జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 30 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 3

# బుక్, పెన్, పెన్సిల్ లతో...
## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బుక్స్, పెన్స్, పెన్సిల్స్ లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు ప్రజలు బోకేలు, శాలువాలకు బదులుగా నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజకీయంగా ఎదగలేక కాంగ్రెస్ పై బురద జల్లుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**

**- మతి భ్రమించి మాట్లాడుతున్న బి ఆర్ ఎస్ నాయకులు**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజులు రాజకీయంగా ఎదగలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పై చిల్లర ఆరోపణలు చేస్తున్నారని, జిల్లాలో 565 గ్రామపంచాయితీలు ఉంటే 370 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింధని,పంచాయితీ ఎన్నికలలో ప్రజలు చెదరించిన వారి బుద్ధి మారలేదని విమర్శించారు.చట్టం ముందు అందరూ సమానులేనని, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం గానీ,నాయకులు గాని భౌతిక దాడులను ప్రోత్సహించదని అన్నారు, ప్రజా పాలనలో 6 గారంటీలు సక్రమంగా అమలు పరుస్తూ బడుగు బలహీన , అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేరువ కావడం చూసి రాజకీయంగా ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు

మిగతా 2 లో...



# ప్రజావాణి దరఖాస్తులను...
# సత్వరమే పరిష్కరించాలి..

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగ రెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాస రావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెంబర్ 101,104లో

మిగతా 2 లో...



# ఉపాధి హామీ చట్టానికి తూట్లు

**- పేదల జీవితాలతో చెలగాటం**

**- డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**- విబి గ్రామ్ జి తో శ్రమ దోపిడీకి ఆద్యం**

**- ఆర్ జి పి అర్ ఎస్ ఇంచార్జ్ సుభాష్ ,పిసిసి మెంబర్, జోనల్ కోఆర్డినేటర్ జావేద్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి పేదల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చాలగటం ఆడుతోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మండల పరిధిలో పెద్దగోపతి, స్నానాల లక్ష్మీపురం గ్రామాల్లో ఆర్ జి పి ఆర్ ఎస్ ఇంచార్జీ సుభాష్ యాకత్ర, పీసీసీ మెంబర్,

మిగతా 2 లో...

# ఆపరేషన్ స్మైల్'-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అడిషనల్ డీజీ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు,తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐడీ అండ్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీపీ చారు సిన్హా అన్నారు.2026 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పన్నెండోవ 'ఆపరేషన్ స్మైల్'కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం,కార్మిక,విద్య, ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్జీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ బాలకార్మికులు,చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి

మిగతా 2 లో...

## అంగన్వాడి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలో నీ మాటూరుపేట అంగనవాడి 1 కేంద్రంలో సోమవారం గ్రామ సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ చేతులు మీదగా అంగన్వాడీ పిల్లలకు ఏకరూపు దుస్తులను పంపిణీ చేయడం జరిగింది... అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని తల్లిదండ్రుల సమక్షంలో చేశారు.. ఈసీసీ డే కార్యక్రమాన్ని కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అన్నం వరలక్ష్మి ,గడ్డం సీత, చిలువేరు బుచ్చిరామయ్య చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ మత్తులో డ్రైవింగ్ చేస్తే జైలే దారి

**మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు**

**సిఐ ఉస్మాన్ షరీఫ్ హెచ్చరిక**



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని, కానీ ఆ ఆనందం ఇతరుల ప్రాణాలకు ప్రమాదంగా మారకూడదని సునీల్ దత్ సీపీ సర్  ఆదేశాలు ఏసీపీ రమణ మూర్తి ఆధ్వర్యం లొ పోలీస్ లు ప్రజలకు కఠిన హెచ్చరిక జారీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి సానుభూతి చూపకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి సంవత్సరం న్యూ ఇయర్ వేడుకల సమయంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి ముందస్తుగా చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ శాఖ తెలిపింది. “సెలబ్రేషన్ కుటుంబంతో, సురక్షితంగా జరుపుకోవాలి. మత్తులో వాహనం నడిపితే నేరమే, శిక్ష తప్పదు” న్యూ ఇయర్ రాత్రి నుంచి జనవరి 1 వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపడతామని పోలీసులు వెల్లడించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే తక్షణమే అరెస్టు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. అలాగే మండలము లోని దాబా హోటళ్లకు సమయ పరిమితులు లోపే మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్లలో అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు  తెలిపారు. మహిళలు, యువత, వృద్ధుల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా ముగియాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు. మత్తు వద్దు – భద్రత ముఖ్యం అన్న సందేశాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని, పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.యువత రోడ్లపై రేసింగ్లు, వీలింగ్లు, ర్యాష్ డ్రైవింగు పాల్పడితే కఠిన మైన వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ ఉస్మా షరీఫ్ హెచ్చరించారు.

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు



(మొదటి పేజీ తరువాయి...)

జోనల్ కోఆర్డినేటర్ మహ్మద్ జావేద్, పిసిసి మెంబర్ వడ్డే నారాయణ ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం అనేది ఒక చట్టబద్ధమైన పథకముని ప్రజలు పని కావాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి లేదా పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కానీ ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రజల హక్కును ప్రభుత్వ దయాదాక్షణ దాక్షిణ్యంగా మార్చిందని అన్నారు.గతంలో పజ్రలు ప్రతి ఏటా 100 రోజుల వరకు పనిని డిమాండ్ చేయవచ్చు .ఇప్పుడు పభ్రుత్వం మీ పంచాయతీని గుర్తించి, బడ్జెట్ కేటాయిస్తేనేపజ్రలకు పని లభిస్తుందని అన్నారు. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పజ్రలు పని కోరవచ్చు ఇప్పు డు,కేంద్రపభ్రుత్వం వీబీ గ్రాంజి కింద ఏ పంచాయతీని అయితే నోటిఫైచేస్తుందో, అక్కడ మాతమ్రమే పని దొరుకుతుంది అని అన్నారు. గతంలోఏడాదిపొడవునా పని కల్పించేవారు. ఇప్పు డు వ్యవసాయ రద్దీసమయంలో 60 రోజుల పాటు పనిని నిషేధించారనీ అన్నారు. దీనివల్ల పజ్రలు తక్కు వవేతనానికి, కనీస వేతనం కంటేతక్కు వ ధరకేవ్యవసాయ కూలీలుగా వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు.గతంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిర్ణీత ఎంజైరేగా వేతన రేటు ఉండేది అని ఇప్పు డు ఖచ్చి తమైన వేతన రేటు లేదు అని కేంద్రం పంచాయతీకి ఎంత నిర్ణయిస్తే అంత మాత్రమే ఉంటుందని అన్నారు. గతంలో గ్రామ సభ మరియు పంచాయతీలే స్థానిక పనులను, ఆస్తులను నిర్ణయించేవి,ఇప్పు డు నిధులు, పనులు మరియు ఆస్తులను కేంద్రపభ్రుత్వమే నిర్ణయిస్తుందని మీ పంచాయతీ ఎంపిక కాకపోతే, అక్కడ పనులు ఉండవు అని అన్నారు. గతంలో కేంద్రమే వేతనాలు చెల్లించేదని ఆలస్యమైతేపరిహారం కూడా ఇచ్చేదని అన్నారు. ఇప్పు డు కేంద్రం 60% మాత్రమే ఇస్తుందనీ రాష్ట్రాలు 40% భరించాలనీ రాష్ట్రాల వద్ద నిధులు లేక పోతే వేతనాల్లో జాప్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఫలితంగా వీబీ గ్రామ్జీ వల్ల నిరుద్యోగం పెరుగుతుందని, కనీస వేతనం లేకుండా ప్రజలు శ్రమ దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పట్టణానికి వలసలు పెరిగి స్థానిక జీవనోపాధి దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పనులు నిర్ణయించే అధికారాన్ని గ్రామపంచాయతీలు కోల్పోతాయని అన్నారు.

## ఆపరేషన్ స్మైల్'-XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




(మొదటి పేజీ తరువాయి...)

చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు.ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్   స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేయనున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు.మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

గల 13 ఎకరాలను 13 మంది నిరుపేదలకు 1976–77 లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, అట్టి భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని,ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓకు వ్రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదగలేక కాంగ్రెస్ పై బురద జల్లుతున్న బిఆర్ఎస్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి...)

చేయడం సరైనది కాదని హితవు పలికారు, కాంగ్రెస్ పార్టీ పార్టీపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు శాంతి కాముముకులని,  శాసన సభ సభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి గత మధిర నియోజకవర్గానికి,ప్రస్తుత మధిర నియోజకవర్గానికి ఎంత తేడా ఉందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసని అందుకే వారిని గత నాలుగు సార్లు గెలిపించారని గుర్తు చేశారు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కమల్ రాజ్ లకు భట్టి విక్రమార్క మల్లుని విమర్శించే స్థాయి కాదని హితవు పలికారు.

# పటేల్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని పటేల్ స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల పురోగతిని సం బంధిత ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సింథటిక్ ట్రాక్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లేయర్ల అమరిక, ఫినిషింగ్ పను లు అత్యుత్తమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసి, క్రీడాకారులకు, నగర ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి దశలో పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు, ఇంజినీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు బోర్ వెల్ లారీలు స్వాధీనం



**కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అక్రమ కార్యకలాపాలపై అటవీ శాఖ కఠిన చర్యలు చేపట్టినట్లు ఖమ్మం ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి. మంజుల తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తెల్లవారుజామున సుమారు 3:00 గంటలకు, అందిన విశ్వసనీయ సమాచారంతో చీమలపాడు సెక్షన్‌కు చెందిన అటవీ సిబ్బంది, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పి. కిషోర్ కుమార్ ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు బి. సైదా , డి. శ్రీకాంత్ ,ఖమ్మం స్పెషల్ టీంఫారెస్ట్ డివిజినల్ అధికారి, ఖమ్మం, చీమలపాడు అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో, ఖమ్మం టీమ్ సహకారంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా, రాగబోయినగూడెం –నార్త్ బీట్, కంపార్ట్మెంట్ నం. 14/2లో అక్రమంగా, ప్రభుత్వ అనుమతి లేకుండా రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్రవేశించి బోర్‌వెల్ త్రవ్వకము నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఈ సందర్భంగా టీఎస్ 12 ఈకే 3699, ఏపీ 04AP3294 నంబర్ల బోర్‌వెల్ లారీలను అటవీ శాఖ స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేయబడినట్లు ఎఫ్ డి ఓ తెలిపారు. అటవీ భూముల పరిరక్షణలో భాగంగా, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినమైన పరిరక్షణ విధానాలను పాటిస్తున్నామని, అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఖమ్మం ఎఫ్డిఓ వి. మంజుల హెచ్చరించారు. అటవీ ప్రాంతాల్లో ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన పక్షంలో ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ



**కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి :** ఏడాదికితం పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను రికవరీ చేసి లబ్ధిదారురాలు కి అప్పగించామని కారేపల్లి ఎస్సై బి. గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం క్రితం తన సెల్ ఫోను ఇల్లందుకు చెందిన సమీ నా కౌసర్ అనే మహిళ కారేపల్లి లో పోగొట్టుకుంది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు తో విచారణ జరిపి ఫోన్ రికవరీ చేసి సోమవారం కౌసర్ కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## ఈజీఎస్‌ను యధాతథంగా కొనసాగించాలి

- జీపీ తీర్మానం చేయాలని వినతి



**కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈజీఎస్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ తీర్మానించాలని సోమవారం సింగరేణి జీపీ సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ), పాలకవర్గానికి వ్యవసాయ కార్మిక సంఘం వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ పేరుతో చట్ట సవరణకు చేస్తుందన్నారు. కేంద్రం ఉపాధి హామీ చట్టం నుండి తప్పించుకోటానికి చట్టాన్ని, స్కీమ్ మారుస్తుందన్నారు. చట్ట సవరణతో 60 శాతం నిధులు కేంద్రం 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుందన్నారు. ఉన్న ఉపాధి కార్డుల రద్దు చేస్తుందని, కొత్తకార్డు జారీ నిలిపివేసిందన్నారు. పేదలకు ఉపాధీ ని దూరం చేసే వీబీజీ రామ్‌జీ బిల్లుపై పంచాయతీలు తీర్మానించి పేదల పక్షాన నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు తలారి దేవప్రకాష్, ముక్క సీతారాములు, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, పిట్టల నాగరాజు, నల్లబెల్లి ప్రతాప్, అన్నారపు కృష్ణ తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు
- మధిర ,రూరల్,ఎస్సై లక్ష్మీ భార్గవి



**మధిర ప్రజా జ్యోతి :** న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మధిర రూరల్ ప్రజలకు సూచించారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో శుభాకాంక్షలు తెలుపుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులకు, యువతకు వారు సూచించారు.

## వీధి వ్యాపారులకు త్వరలో అందుబాటులోకి రానున్న విధి వ్యాపారుల ప్రాంగణం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని విధి వ్యాపారుల ప్రాంగణంలో నూతన హంగులతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వీధి వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యం తో చేపట్టిన ఈ అభివృద్ధి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. ప్రాంగణంలో టైల్స్ ఏర్పాటు, నడక మార్గాల అభివృద్ధి, వర్షపు నీరు నిలవకుండా తగిన టైల్స్ ఏర్పాటు వంటి పనులు చేపట్టడం జరిగింది. వీధి వ్యాపారులు, ప్రాంగణానికి వచ్చే వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. వీధి వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చి, తమ వ్యాపారాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా ఈ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం ఈ విధి వ్యాపారుల ప్రాంగణం వీధి వ్యాపారులకు త్వరలోనే అందుబాటులోకి రానున్నది.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం


- పాల్గొన్న తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు





**తల్లాడ, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** తల్లాడలో శ్రీకృష్ణ మందిరంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గురు స్వామి తనుగులమణికంత శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక. నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) గాదె. నరసింహారావు, గుడుపల్లి. పుల్లయ్య ,సీతారామిరెడ్డి తదితరులు ఇరుముడి కట్టించుకుని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. గ్రామీణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేడు ఉత్తర ద్వార దర్శనం



**కారేపల్లి, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సంత వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నేడు ఉత్తర ద్వార దర్శనం కలదని దేవాలయ ఈవో నల్లమోతు శేషయ్య,ఆలయ సిబ్బంది మూడు మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మంగళవారం ముక్కోడి ఏకాదశి పర్వదిన సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి దర్శనం తెల్లవారుజామున నాలుగు గంటల 30 నిమిషాల నుండి ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకోని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు అన్నారు. దర్శనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, అన్నదాన ప్రసాదాలు స్వీకరించగలరని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని వారు తెలిపారు.